**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

**విజయవాడ,**
**తేదీ : సెప్టెంబరు1, 2016**

# ప్రత్యేకహోదాపై టిడిపి ప్రజల్ని మోసం చేస్తు

గత రెండు రోజులుగా రాష్ట్రానికి ప్రత్యేకహోదాపై విస్తృతంగా చర్చలు జరుపుతున్నామంటూ బి.జె.పి, తెలుగుదేశం పార్టీలకు చెందిన కేంద్ర మంత్రులు హడావిడి చేసి ఇపుడు ప్రత్యేకహోదా చట్టంలో లేదని, ప్యాకేజిలు వస్తాయని కేంద్ర మంత్రి సుజనా చౌదరి ప్రకటించడాన్ని సి.పి.ఐ (యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. బి.జె.పి ప్రత్యేక హెూదా ఇస్తామంటూ సాగదీస్తూ రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేస్తుంది. మరోవైపు కేంద్రంలో తమ మిత్ర పక్షమే ఉందని ప్రత్యేకహోదా సాధిస్తామని, ఎవరూ ఉద్యమాలు, సమ్మెలు, ఆందోళనలు చేయనవసరం లేదని చెప్పిన ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు తమ వైఖరి స్పష్టంచేయాలని సి.పి.ఐ (యం) డిమాండ్ చేస్తుంది. బి.జె.పి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వదని చెబుతున్న కేంద్రమంత్రి, ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రయోజనాల రీత్యా ప్రత్యేకహోదా సాధనకు ఇప్పటికైనా రాష్ట్రంలోని ప్రతిపక్షాలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తెస్తారా? లేదా ? స్పష్టంగా ప్రకటించాలి. కాని తెలుగుదేశం వైఖరి చూస్తుంటే కేంద్రంలో తమ పదవుల కోసం రాష్ట్ర ప్రయోజనాలను బి.జె.పి.కి తాకట్టు పెట్టినట్లు అభిప్రాయాలు కలుగుతున్నాయి. తెలుగుదేశం దీనికి సమాధానం చెప్పాలి.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా విషయంపై బి.జె.పి, తెలుగుదేశం పార్టీలు కలిసి ఆడుతున్న నాటకం మంత్రి ప్రకటనతో తేటతెల్లం అయ్యింది. ఈ విషయాన్ని అర్ధం చేసుకొని ప్రత్యేక హోదా కోసం రాష్ట్ర ప్రజలు ఉద్యమించాలని సి.పి.ఐ (యం) కోరుతుంది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి